మహబూబ్‌నగర్
వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

రానున్న రోజుల్లో

# క్రీడా హబ్‌గా తెలంగాణ

- 7000 మంది అట్లెట్స్‌తో మేఘా ఈవెంట్ నిర్వహిస్తాం
- తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త:** గత పాలనలో ఆదరణకు నోచుకోకపోయిన క్రీడలకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.370 కోట్లతో సీఎం రేవంత్‌రెడ్డి తగిన ప్రాధా న్యత ఇచ్చారని తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన 10వ తెలంగాణ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్ పోటీల బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్‌లతో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో ఏపీ జితేందర్‌రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షులు విజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్వాములు అధ్యక్ష తన నిర్వహించిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఏపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎవరు చేయలేని విధంగా 7 వేల మంది అట్లెట్స్‌తో మేఘా ఈవెంట్ నిర్వహిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో క్రీడాహబ్ తెలంగాణ రాష్ట్రం కానుందని పేర్కొన్నారు. ఇటీవలే తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండియ మలేషియా బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించామని జితేందర్‌రెడ్డి అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం క్రీడలకు అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. యువత శారీరకంగా దృఢంగా ఉంటేనే ఆలోచనలు దృఢంగా ఉంటాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో క్రీడా స్టేడియం ఏర్పాటును సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే కోరిన విధంగా కల్వకుర్తికి అంతర్జాతీయ స్థాయి ప్రమా ణాలతో స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. క్రీడాకా రులు రాణిస్తే గొప్ప గొప్ప ప్రభుత్వ ఉద్యోగాలను పొందవచ్చని అన్నారు. 33 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ 10వ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డితో కలిసి బహుమతులను అందజేశారు..



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న దృశ్యం

**రేవంత్ రెడ్డి పాలనలో క్రీడలకు మహర్దశ...**
**సీఎం స్వతహాగా క్రీడాకారుడు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో క్రీడలకు స్వర్ణ యుగమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో నిర్వహించిన తెలంగాణా రాష్ట 10వ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని మాట్లాడుతూ క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 35ఏళ్లుగా విద్యార్థులతో తనకు ఎంతో అనుబంధం ఉందని, విద్యార్థులు తమకు నచ్చిన క్రీడా రంగంలో రాణించి ఉన్నతంగా ఎదగాలని అకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వతహాగా క్రీడాకారుడు కావడం మన అదృష్టమని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తిలో జాతీయ స్థాయి ప్రమాణాలతో ఒక స్టేడియం మంజూరు చేయాలని ఆయన జితేందర్‌రెడ్డిని కోరారు. క్రీడల వల్ల జాతీయ స్థాయిలో గుర్తింపు తో పాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.

**క్రీడలను విస్మరించిన గత పాలకులు...**
**-తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్**

గత పాలనలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతాన్ని క్రీడలలో రాణించేందుకు తోడ్పాటును ఇవ్వాలని తెలంగాణ ఒలంపిక్ చైర్మన్, రాష్ట సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉందని బాలాజీ సింగ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్, ప్రెసిడెంట్ స్టాన్లీ జేమ్స్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలాసంజీవ్‌కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నంభూపతిరెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ సోలపొగుల స్వాములు, అంతర్జాతీయ అథ్లెట్ లావణ్యరెడ్డి, లక్ష్మి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బాలు నాయక్, శంకర్ నాయక్, అలీ, జిల్లెల రాములు, కాటుక రామస్వామి, అంజయ్య, ప్రసాద్, భీముడు, బాల్ జంగయ్య, మల్లేష్, శేఖర్ పాల్గొన్నారు.

# విద్య, ఉపాధికి స్వర్ణయుగం

- లక్ష్యం వైపు దృష్టి ఉండాలి
- గత పదేండ్ల లోటును సరిచేస్తాం
- ప్రతి ఆదివారం శ్రమదానం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 22 ప్రభాత వార్త:** విద్యార్థుల దృష్టి లక్ష్యం మీద ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల పరిధిలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు. అంతకుముందు హాస్టల్ పరిసర ప్రాంతాలతో పాటుగా హాస్టల్ గదులను, కిచెన్‌ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగివారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలు, కొరకు తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో ఉద్యోగాలు వదిలి ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకకున్నామని గత పది సంవత్సరాలుగా ఏమి సాధించలేదని, మరి ఒక్క సంవత్సరంలోగా సాధ్యం అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే లంతా కూడా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. మేము కూడా ప్రభుత్వం పాఠశాలలో, కళాశాలలో హాస్టల్‌లో చదువుకున్నామని ఆయన తెలిపారు. డిగ్రీ, పిజిల్లో కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడతారని, సమయం చాలా విలువైనదని, సమయాన్ని. వినియోగించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ హాస్టల్‌ను సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారిస్తారని చెప్పారు. మీకు కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల లిస్టు ఇవ్వాలని వార్డెన్‌కి సూచించారు. అనంతరం హాస్టల్ -మిగతా3లో..

# ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన దేవుడు యేసుక్రీస్తు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సెమి క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన దేవుడు యేసు క్రీస్తు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని శుభం గ్రాండ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన క్రిస్మస్ కానుకలను క్రైస్తవ సోదరు లకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమములో తహసీల్దార్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు ఎజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మసూద్, రమాకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటిక రామస్వామి, పాస్టర్స్ సంఘ అధ్యక్షులు ప్రసాద్, సెక్రటరీ దేవపుత్ర మరియు కల్వకుర్తి మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పెబ్బేరు -వనపర్తి రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు డిసెంబరు 22 ప్రభాతవార్త :** పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా కరెంట్ పోల్ సిఫ్టింగ్, ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణ పనులకు నూతనంగా నిర్మించబోయే ప్రధాన రహదారికి రోడ్డుకు ఇరువైపుల దానికి అగు వ్యయం టిఫ్ఐడీసీ నిధులతో రూ 2.80 కోట్లతో సైడ్ డ్రైనేజీ, రూ 22 లక్షలతో కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి పోలీస్ స్టేషన్ కాంపౌండ్ దగ్గరలో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అతి త్వరలోనే రోడ్ నిర్మాణానికి అవసరమగు నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పనులకు ప్రధానంగా సంబదం ఉన్న మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ అధికారులతో వారి పనులు పూర్తి చేసుకోమని మాట్లాడమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కరుణ శ్రీ, సాయినాథ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు మోతేరాముడు, రామన్‌గౌడ్, కౌన్సిలర్లు మంద అక్కమ్మ, ఎల్ల స్వామి, అశ్విని, సుమతీ, పార్వతి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్, వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి, శివ సాయి, యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ నాయుడు, రాజేష్, శివ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో చోరీ



దుండగులు చోరీకి పాల్పడిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయం

**బిజినపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మంగనూరు శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. యాదవుల కులదేవమైన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో రూ.లక్ష 50 వేల విలువచేసే ఆభరణాలు చోరీ చేసినట్లు అధ్యక్షులు మేకల మాసయ్య వివరించారు. దుండగులు ఆలయం ప్రధానద్వారం గడియా పగలగొట్టి గర్భాలయంలోని అమ్మవారి నగలు ఎత్తుకెల్లినట్లు తెలిపారు. అమ్మవారి 51 తులాల వెండి కిరీటం, 24 తులాల వెండి గొలుసు పథకం 22 తులాల మరో వెండి గొలుసు, వెండి తొట్లే కండ్లు, బొట్టు బిళ్ళలు, తదితర ఆభరణాలు ఎత్తుకెల్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై సయ్యద్ అలీ పరిశీలించి వివరాలు సేకరించారు. చోరీ సంఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# పథకం ప్రకారమే దొంగతనం

- దారి దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుల నుండి బంగారం, 3 సెల్ ఫోన్లు, 2 బైకుల స్వాధీనం
- ప్రత్యేక పోలీసు బృందాలను అభినందించిన ఐజి, ఎస్పీ



నిందితులను మీడియా ఎదుట హాజరపరిచిన పోలీసులు



మీడియాకు వివరిస్తున్న ఐజి, ఎస్‌పి

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హైవే 44దారి దోపిడీ సంఘటనను సవాల్‌గా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2రోజుల్లో కేసును ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారురాలు ఆమె కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి ఈనెల 13 న మారుతి ఎర్టిగా కారులో మధ్యాహ్నం తమ గ్రామం నుండి బయలుదేరి, తిరుపతి, అరుణాచలం తీర్థయాత్రలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఈనె18 న ఉదయం 2 గం. సమయంలో పెబ్బేర్ గ్రామ శివారులోని ఎన్ హెచ్ 44 రోడ్ పై వాహనాలు నిలుపు స్థలంలో తమ వాహనాన్ని ఆపి నిద్రిస్తుండగా ఉదయం 02:50 గంటల సమయంలో, గుర్తుతెలియని కొందరు వ్యక్తులు వారి కారుపై రాళ్ళతో దాడిచేసి, కారు అద్దాలను పగులగొట్టి, వారిని రక్తగాయాలు అయ్యేలా రాళ్ళతో కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మహిళల మెడలలోని బంగారు పుస్తెల తాళ్లను, నల్లపూసల గొలుసులను దోపిడీ చేశారని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాక కారుకు ఉన్న తాళంను వారి వద్ద నుండి లాక్కొని పారిపోతుంటే, కారు తాళాలు కోసం వారి వెంటపడగా, వారిపై దాడి చెసి అక్కడి నుండి పారిపోయారు. దాడి చేసినవారిలో చెరుకు రవాణా ట్రాక్టర్ల డ్రైవర్లుగా ఉన్న మరో ఇద్దరు ఏమీ ఎరగనట్టు చెరుకు ట్రాక్టర్లను తీసుకొని పారిపోవడం జరిగిందని సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి , బాధితులను పరామర్శించి, కేసును చెడించడానికి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో, డిఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, టెక్నికల్ (ఐటి సెల్) టీం, క్లూస్ టీంలతో టెక్నాలజి ఆధారంగా, ఈనెల 21 న నిందితులు నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. ఏ1 బద్రి గజానన్ పింపాలే, ఏ2 శ్రీరామ్ శివాజీ షిండే, ఏ3 సచిన్ సనతోష్ షిండే, ఏ4 సయ్యద్ ఫిరోజ్ మహేతాబ్, ఏ5సంతోష్ పాండురంగ్ కాలే, ఏ6 సంజయ్ పవార్ లు ఉన్నారు. నిందితుల నుండి 20 గ్రాముల బంగారు పుస్తలతాడు02, 15 గ్రాముల బంగారు చైన్ 01, 10 గ్రాముల బంగారు నల్ల పూసల దండ 01, మొబైల్ ఫోన్ లు 03, మోటర్ సైకిల్ లు02, సుమారు 7,00,000 రూపాయలు స్వాధీనపరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన ఇద్దరు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో -మిగతా3లో..

# గుట్టల మధ్య దాచిన ధాన్యం



ధాన్యాన్ని సేకరిస్తున్న అధికారులు

- దాచిన ధాన్యం విలువ 20 కోట్లకు పైగా
- అక్రమ దందాలకు తెర లేపిన మిల్లర్లు
- ఎన్‌పోర్స్మెంట్, రెవిన్యూ అధికారుల తనిఖీలు
- ధాన్యం స్వాధీనం, యజమానిపై కేసు నమోదు

**కొత్తకోట డిసెంబరు 22 ప్రభాతవార్త :** గుట్టల మధ్య సీఎంఆర్ ధాన్యాన్ని దాచి సొమ్ము చేసుకోవాలని పన్నగాం పండిండు ఓ రైస్ మిల్ యజమాని, అక్రమ మార్గంలో తెర లేపుతూ ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్న రైస్ మిల్లర్లపై ఎన్ పోర్స్మెంట్, రెవిన్యూ అధికారులు దాడులు చేసి సీఎంఆర్ దాన్యాన్ని స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసిన సంఘటన కొత్తకోట మండలం మిరాసిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఇషాన్ ట్రేడర్స్‌లో జరిగింది. తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ఇషాన్ రైస్ మిల్ యాజమని అయిన మధుసూదన్‌రెడ్డి 2022-2023సంవత్సరానికి సంబందించిన వానాకాలం, యాసంగి సీజన్లకు 4.72 లక్షల బస్తాల సీఎంఆర్ దాన్యాన్ని పౌర సరఫరాల శాఖ నుండి కేటాయించడం జరిగింది. అందులో కొంత ధాన్యాన్ని మరఆడించి బియ్యాన్ని అప్పగించింది. మిల్లు వద్ద సుమారు 2లక్షల52వేల167 ధాన్యం బస్తాలు ఉండాలి. కానీ 18వేల 375 ధాన్యం బస్తాలు మాత్రమే వద్ద ఉంచుకొని మిగతా ధాన్యాన్ని దొడ్డిదారిన దారిమల్లించి సొమ్ము చేసుకున్నాడు.



వెంకటేశ్వర్లు, తహసీల్దార్

తమవద్ద ఉంచుకున్న దాన్యాన్ని ఎవరికీ తెలియకుండా మిరాసిపల్లి గ్రామ గుట్టల మధ్యలోకి తరలించారు. అక్కడే టార్పాలిన్‌కవర్లువేసి ధాన్యాన్ని భద్రపరిచారు.

**దాచిన ధాన్య విలువ 20 కోట్లకు పైగా...**

ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ధాన్యాన్ని ఇవ్వకుండా గుట్టల మధ్యలకు తరలించి దాచిపెట్టారు. ఈ ఏడాది దాచిన ధాన్యాన్ని పక్క రాష్టాలకు తరలించి సొమ్ము చేసుకోవాలని పక్క ప్లాన్ చేశాడు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి, ఎన్ పోర్స్మెంట్ డీటీ నందకిశోర్, రెవిన్యూ అధికారులు -మిగతా3లో..

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 22 ప్రభాతవార్త :** పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆయన్ను కేబినెట్ పదవి నుంచి ప్రధానమంత్రి మోదీ తొలగించాలని, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలుడిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ, అమిత్‌షా రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారు అని, ప్రజల హక్కులనుకాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించే విధంగా భారత పౌరులు కృషి చేయాలి కోరారు.

**గత ప్రభుత్వంలో రైతుబంధు నిధులు దుర్వినియోగం:** బీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో రైతుబంధు నిధులను రియల్ ఎస్టేట్ భూములు, స్టేట్ హైవే, నేషనల్ హైవే, గుట్టలు, రాళ్ల రప్పలపై రూ.22వేల కోట్లు రైతులకు వ్యతిరేకంగా రైతు బంధు పేరుతో ఇచ్చారని, వారు ముగ్గురిపైన కేసు వేయాలని మల్లురవి డిమాండు చేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి వచ్చి ఒక్క సంవత్సరం అయ్యిందన్న విషయాన్ని మరచిపోయి కేటీఆర్, హరీష్ రావు ఇంకా తామే అధికారంలో ఉన్నామన్న ఊహలో మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిందని, గతంలో వారు రూ.లక్ష మాఫీ అని నాలుగైదు కంతుల్లో వేస్తే అవి వడ్డీలకే సరిపోయాయని దుయ్యబట్టారు. 64 సంవత్సరాల ఏలుబడిలో రూ.70వేల కోట్ల అప్పుతో రిచ్ స్టేట్గా తెలంగాణను బీఆర్ఎస్ కు అప్పగిస్తే రూ.712 కోట్ల అప్పులు -మిగతా3లో..

# ప్రతి వాహనానికి సరైన పత్రాలు ఉండాలి

- అదనపు ఎస్పీ రాములు
- కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జడ్చర్లలో కార్డెన్ అండ్ సెర్చ్



కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న ఏఎస్‌పి, జడ్చర్ల పోలీస్ అధికారులు

**జడ్చర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రతి వాహనానికి సరైన ధ్రువ పత్రాలు ఉండాలని అదనపు ఎస్పి రాములు సూచించారు. ఆదివారం తెల్లవారు జామున జడ్చర్లలోని బజార్ ప్రాంతంలో ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రాములు పర్యవేక్షణలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకి మంచి సేవలుఅందించే ఉద్దేశంతో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సరైన పత్రాలు లేని 33 బైక్‌లు, కార్, ఆటోను గుర్తించి జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రాములు మాట్లాడుతూ, జన సమాజంలో భద్రతను పెంపొందించడం, ప్రజలకు చేరువయ్యే దిశగా మరియు నేరాల నివారణకు ఈ తరహా తనిఖీలు ఎంతో అవసరమని, ప్రజలు సహకరించాలని సూచించారు. అలాగే, న్యాయ సరైన పత్రాలు మరియు రవాణా నిబంధనలను పాటించాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పీ రమణారెడ్డి, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజ్ అహ్మద్, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి, ఆర్ఐ ఎంటిఓ కృష్ణయ్య, మహబూబ్‌నగర్‌రూరల్‌సీఐగాంధీ, ఇతరపోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# కీర్తి కోసం పని చేయలేదు

భావితరాల భవిష్యత్తు కోసం విద్యను అగ్రభాగంలో నిలిపాను : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి




**వనపర్తి క్రైమ్ డిసెంబరు 22 ప్రభాతవార్త:** డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రాణీ లక్ష్మిదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కాలేజీలో చేరిన చదవకపోయినా ఈ కళాశాలలో అత్యంత అనుబంధం ఉందని అన్నారు. నేను చదువుకొనే రోజులలో మా మామయ్య మాజీ ఎం.ఎల్.ఏ డాక్టర్.బాలకిష్టయ్యా ఈ కళాశాల ప్రభుత్వపరంగా చేయడానికి విశేష కృషి చేశారని అన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని విద్యలో అగ్రభాగాన నిలపడానికి చిన్నారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి నేను పోటీపడి పనిచేశామని అన్నారు. డాక్టర్.బాలకిష్టయ్య మోలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు తాము -మిగతా3లో..

## కొత్తమొల్గర అన్నదాతల ఉదారత్వం

### - గిరిధారి గోశాలకు ఉచితంగా పశుగ్రాసం వితరణ



గోశాలకు గ్రాసాన్ని ట్రాక్టర్లలో ఉచితంగా తరలిస్తున్న కొత్తమొల్గర గ్రామ రైతులు

**భూత్పూర్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** అన్నిదానాల కంటే అన్నదానం మిన్న అన్నది అనాదిగా వస్తున్న నానుడి. దానం మనుష్యులకే కాదు పశువులకు కూడా గ్రాసం దానం చేయడం ద్వారా తమ వంతు సహాయం చేయ్యొచ్చని రైతులు చెబుతున్నారు. నోరుండి సంపాదించుకుని కడుపు నింపుకునే మనుష్యుల కంటే నోరులేని మూగ జీవులకు కడుపు నింపే గ్రాస దానం మహాదానమని కొత్తమొల్గర రైతులు నిరూపిస్తున్నారు. భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామానికి చెందిన రైతులు మున్నూర్ నాగరాజు, కుర్వ శ్రీను, గొల్లబాలప్ప, గాల్‌రెడ్డి, నాగరాజుగౌడ్, అంజయ్య, చింతకాయల శ్రీనుతో పాటు మరికొంత మంది రైతులు వరి పంట కోతల అనంతరం ఉదారత్వంతో ప్రతీ ఏటా పంట తర్వాత తమ పశువులకు సరిపోగా మిగులు తున్న గ్రాసాన్ని ప్రతీ ఏటా అందరు రైతులు కలిసి సమిష్టిగా నాలు గైదు ట్రాక్టర్లలో నాలుగు వందల బండిల్స్ ఎండు గడ్డిని తామే స్వయంగా ట్రాక్టర్లలోతీసుకెళ్లి జిల్లా కేంద్రానాకిసమీపంలోని గిరిదారిగోశాలకు ఉదారంగా గోశాలలోని పశువులకు ఉదారంగా దానం చేస్తున్నారు. దానం నోరున్న మనుష్యలకే కాదు నోరు లేని మూగజీవులకు చేయాలనిదానానికి కొత్తభాష్యం చెబుతున్నకొత్తమొల్గర గ్రామ రైతుల్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## గురుకుల విద్యార్థులకు అభినందనలు

**మక్తల్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన సీఎం కప్ పోటీలలో సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివిధ క్రీడాంశాల్లో పాఠశాలకు చెందిన మొత్తం 18 మంది బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్‌చంద్రకళ, కోచ్ బి.గోపాలం తెలిపారు. కబడ్డీలో శివమణి, శిరీష, శాలిని, ఖోఖోలో మహేశ్వరి, మణికుమారి, సెటిల్ బ్యాట్మింటన్‌లో లాస్య, అంజలి, అథ్లెటిక్స్ లో మహేశ్వరి, కవిత, వాలీబాల్‌లో వైష్ణవి, సైక్లింగ్ క్రీడలకు నందిని, లాస్య, మేఘన, మాధురి, చందన, నిహారిక, దీప్తి, జెస్సి ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరందరూ ఈనెల 27నుండి జనవరి2 వరకు రాష్ట్రంలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, మహేశ్వరంలో జరుగు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో నారాయణపేట జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాఠశాల ఆవరణలోజరిగిన కార్యక్రమంలో విద్యార్థులనుశాలువాలతో సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పిఈటి శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నష్టం జరిగితే సహించేది లేదు

### ◆ పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్



విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన, మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

**మక్తల్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆందోళనతో కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు తరగతులు జరగడం లేదని, దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీన్ని ఏమాత్రం సహించేది లేదని పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ అన్నారు. మక్తల్ మండలంలోని సంగం బండ సమీపంలో గల కస్తూర్బా పాఠశాల వద్ద ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేపట్టారు. గతవారం రోజులుగా విద్యార్థులకు తరగతులు నిర్వహించడం లేదని, ఉద్యోగులంతా విధులు బహిష్కరించి ఆందోళన బాట పట్టారని అన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో విద్యార్థులను కలిసేందుకు వచ్చిన తల్లిదండ్రులను సైతం అనుమతించకపోవడంఅన్యాయమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు న్యాయం చేసి, విద్యార్థులకు తరగ తులు జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఅజయ్, రాకేష్, గణేష్, చెన్నయ్య, త్రిమూర్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న వాల్మీకి యువకులు

**ఖిల్లాఘణపురం డిసెంబరు 22 ప్రభాతవార్త :** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిపోవాలని యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రుక్కనపల్లి గ్రామంలో వాల్మీకి బోయ యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సురేష్ గౌడ్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ బోయ సంఘం అధ్యక్షుడు కురుమయ్య ఆధ్వర్యంలో రక్తదానం చేయడానికి యువకులు పెద్ద మొత్తంలో హాజరవ్వడం చాలా సంతోషమని రుక్కనపల్లి గ్రామ యువకులను, యువశక్తి ఫౌండేషన్ వారిని ఎస్సై అభినందించారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితల మధు మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంతోమంది గర్భిణీ స్త్రీలు రక్తహీనత కలిగిన వ్యక్తులు డయాలసిస్ క్యాన్సర్ తల సేమియా డెంగ్యూ లాంటి పేషెంట్లు బ్లడ్ దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా యువకులు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుబ్బూరు నవీన్ ,సంతోష్ ,నరేష్ నాయక్, ఆంజనేయులు ,మాసయ్య ,భీమయ్య ,తిరుపతి ,రాములు ,యాదయ్య ,అబ్దుల్ ,ఖాదర్ ,రాములు, స్వామి ,వాల్మీకి సంఘం యువకులు ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

### ● ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ గాలెన్న

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి అని, ఎయిడ్స్ పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రిసోర్స్ పర్సన్ గాలెన్న తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 9 ప్రత్యేక శీతాకాల ప్రత్యేక శిబిరం 6 వ రోజుకు చేరుకున్నది. రిసోర్స్‌పర్సన్ గాలన్న మాట్లాడుతూ క్షణిక సుఖాల కోసం జీవితాలను చీకటిమయం చేసుకుంటున్నారని, చికిత్స కంటే నివారణ ముఖ్యమని, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సమాజంలో క్రియాశీలక పాత్ర వహించాలని అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ మేనేజర్ నర్సింహా రక్తదానం, జీవితాలను రక్షించాల్సిన అవసరం గురించి, అదేవిధంగా కొన్ని ఫోక్ పాటలపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారి డా. అర్జున్ కుమార్ వాలంటీర్లు రిసోర్స్ పర్సన్‌లు ఇద్దరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రపంచంలోని ప్రజలు మెరుగ్గా జీవించాలంటే సమాజం నుండి సామాజిక దురాచారాలను నిర్మూలించాలని సూచించారు.




## ఆశా కార్యకర్తలను వేధించడం మానుకోవాలి

### ఆశాలకు వేతనం రూ. 18 వేలు ఇచ్చేదాకా పోరాటం ఆగదు : ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆహోర్నిశలు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు వేతనం రూ. 18 వేల నిర్ణయించి అమలు చేసేదాకా పోరాటం ఆగదని తెలంగాణ ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. ఆదివారం ఆశాల రాష్ట్ర బస్సు జాత నారాయణపేట జిల్లా కేంద్రంకు చేరుకొన్నది. ప్రధాన రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించి సత్యనారాయణ చౌరస్తాలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆశలనుద్దేశించి ఆమె మాట్లాడారు. టార్గెట్లు బెట్టి పని చేయించడం, పనికితగ్గ పారితోషికం అంటూ ఆశా కార్యకర్తలను వేధించడం, శ్రమ దోపిడి కి గురి చేయడం మానుకోవాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక ఇదీ సాగదని దీన్ని ఎదుర్కొంటామని ఆమె హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆరోగ్యం పైన పెట్టే బడ్జెట్‌ను తగ్గిస్తూ పోతున్నదని విమర్శించారు . వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మునిగి తేలుతున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో ఆశలకు తమ ఆరోగ్యాలను పణంగా పెడుతూ పనిచేస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వంచాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు వివో ఏ తదితర స్కీముల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని ఒకపక్క ప్రభుత్వాలు రిపోర్టు వెల్లడిస్తున్న మరోపక్క స్కీములలో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్దాక్షిణంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో17 షెడ్యూల్డ్ పరిశ్రమలు పనిచేస్తున్న 1,20,000 మంది



ర్యాలీలో పాల్గొన్న ఆశాలు

అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేసే విషయంలో గత కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రారంభమై సంవత్సరం గడిచి పోయింది అన్నారు. కార్మికుల సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో ఈ పాలకులు పనిచేయట్లేదని విమర్శించారు. ఉపాధి ,విద్య, వైద్యం ప్రజలకందే మౌలిక వసతుల పైన ప్రభుత్వాలు పెట్టే ఖర్చులు ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ పోతున్నాయని బడా బాబులకు లక్షల కోట్ల రూపాయలు రాయితులు కల్పిస్తున్నారని విమర్శించారు. ఆశా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగామణి కోశాధికారి సునీత, వెంకట్ రామ్‌రెడ్డి మాట్లాడారు. ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులుబాల్‌రామ్, గౌరమ్మ, గోపాల్, బాలప్ప, ఆంజనేయులు గోవిందరాజు, జోషి, తదితరులు ఉన్నారు. అంతకుముందు బస్సు జాతకు నారాయణపేట జిల్లా ఆశ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బోనమెత్తి తమ సమస్యలను, తమ గోడును ప్రభుత్వం వినాలని బతుకమ్మలు ఆడారు అదేవిధంగా ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసు ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ◆ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ◆ మహబూబ్‌నగర్ కల్వరి ఎంపీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఏసు క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని కల్వరీ యంబి చర్చి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రేమ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏసు క్రీస్తు చూపిన మార్గంలో అందరం పయనిద్దాం అని తెలిపారు. అందరూ కలిసి సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుందాం అని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భోజనాలు వడ్డించి ప్రేమ విందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎంబిసి చర్చి చైర్మన్ ఎస్ వరప్రసాద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అడిషనల్



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్

ఎస్పీ రాములు, అర్‌డిఓ నవీన్ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శిసిరాజ్‌ఖాద్రీ, రెవెన్యూఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చేయూతనివ్వడమే లక్ష్యం

● భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త గ్రీష్మారెడ్డి
● పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 22 ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ రంగంపై పంటలలో మెలకువలు చేయుట పీడలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారికి చేయూతనివ్వడమే తన అంతిమ లక్ష్యం అని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త గ్రీష్మారెడ్డి తెలిపారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తగా ఎంపికైన పాలమూరువాసి డా.కొత్తూరు గ్రీష్మ రెడ్డికి పాలమూరు రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో బికె రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డా. గ్రీష్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉన్న అనేక రకాల సమస్యలను ముఖ్యంగా పంటల చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



గ్రీష్మారెడ్డిని సన్మానిస్తున్న పాలమూరు రెడ్డి సేవా సమితి సభ్యులు

రైతులకు అవగాహన కల్పించి వారికి అవసరమైన విత్తనాలు ఎరువులుపై తగిన సూచనలు చేసి వారికి చేయూత నివ్వడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు తూము ఇంద్రసేనారెడ్డి , వేపూరు రాజేంద్రరెడ్డి, ప్రచార కార్యదర్శి యన్. సురేందర్ రెడ్డి, గ్రీష్మ తల్లిదండ్రులు శ్రీనివాస రెడ్డి ప్రసన్న, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై రేవతి అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్సై రేవతి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆరసి, డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్సై రేవతి

త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోల లో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఆంజనేయులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



శివ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణం పదో వార్డుకు చెందిన బాలగాళ్ల శివ అనే యువకుడు శనివారం రాత్రి ప్రమాదశాత్తు ఆకస్మికంగా మృతి చెందగా విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి శివ మృత దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా రు.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం యాదయ్య, గడ్డం రాములు, దొబ్బలి శ్రీశైలం, మండి ఆటో వెంకటయ్య పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైతు మృతి

**బిజినేపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఈదుల చెరువు సమీపంలోని పంట పొలాల్లో కావలి కృష్ణయ్య (45) ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందాడు. ఆదివారం ఉదయం పంట పొలానికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిన కృష్ణయ్య ఎంతకు ఇంటికి రాకపోవడంతో పంట పొలం వద్ద వెతికి చూడగా పొలం గట్టు పై నుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. మృతునికి భార్య యాదమ్మ కొడుకు శివ కూతురు దీపిక ఉన్నారు. ప్రభుత్వం బాధిత రైతును ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తోటి రైతులు కోరారు. మృతి చెందిన రైతు కుటుంబానికి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**నారాయణపేట టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పార్కు వద్ద చేపట్టిన సమ్మె ఆదివారంతో 11 వ రోజుకు చేరుకుంది. జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎల్లగౌడ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధానంలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకి పూర్తి స్వేచ్ఛనిచ్చాయని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని అంత వరకు ఉద్యోగులందరికి పేస్కేల్ అమలు చేయాలని గత రెండు దశాబ్దాలుగా చాలీచాలని జీతాలతో రెగ్యులర్ ఉద్యోగి కన్న ఎక్కువ విధులు నిర్వహిస్తున్నమని సమగ్ర శిక్ష లో ఉన్న అన్ని వింగులను విద్యాశాఖలో విలీనంచేసి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయలని ప్రభుత్వానికి కోరుతున్నాం. శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవంసందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాక్ ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్ కేజీబీవీ ఎస్ఓ లు విజయ, గౌరమ్మ, షాలిని, సిఆర్‌టి మహేశ్వరీలు, సిఆర్‌పి శివకుమార్, మహేష్, మహిపాల్‌లు, పిటిఐ ఎస్ కృష్ణ, రమేష్, హైమావతి, స్నేహలత, సునీత, నాగేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మన గుడి-మన బాధ్యత

**పెబ్బేరు డిసెంబరు 22 ప్రభాతవార్త:** పెబ్బేరు పుర పట్టణ హిందూ బంధువుల సహాయ సహకారాలతో హిందూ జాగృత బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న మన గుడి మన బాధ్యత 20వ వారం ఆదివారం పురస్కరించుకొని నేడు సుంకులమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన గోశాలలో గోమాతల కోసం సేకరించిన పశుగ్రాసంను(గడ్డి) క్రమపద్ధతిలో భద్రపరిచే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో హిందువు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గోమాత సేవలో పాల్గొన్నారు.



## చెత్త సేకరణ ప్రైవేటీకరణపై పునరాలోచిస్తాం

### ● 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో చెత్త సేకరణ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే విషయంపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సూచనల మేరకు పునరాలోచిస్తామని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఇదే విషయమై కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారని తెలిపారు. చెత్త సేకరణ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే నిర్ణయంపై ఆల్ పార్టీ మీటింగ్‌లో చర్చించి, ఇతర మున్సిపాలిటీలలో అనుసరిస్తున్న విధానాలను సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీకిరావాల్సిన ఆదాయ వనరులపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సూచనలు కూడా స్వీకరించి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజలపై భారం మోపే చర్యలు తీసుకోమని తెలిపారు. తమకు పార్టీలు, వ్యక్తులు, ప్రాంతాల భేషజాలు లేవని స్పష్టం చేశారు.

## రామానుజన్‌కు ఘన నివాళి



రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

**జడ్చర్ల, డిసెంబరు22 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో సంస్కార భారతీయ ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు మరువలేనిదని కొనియాడారు. చిన్న వయసు నుంచే విద్యార్థులు పట్టుదల కృషి కార్యాచరణతో విద్యార్థులుఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రం లోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. గణిత లెక్చరర్ సలెహా జబీన్, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అద్యాపక బృందం తోబాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకోటలో క్రిస్మస్ ప్రేమ విందు

**కొత్తకోట డిసెంబరు22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏట క్రైస్తవులకు క్రిస్మస్‌కు ముందే క్రిస్మస్ ప్రేమ విందును ఏర్పాటు చేయనున్న సందర్భంగా నేడు కొత్తకోటలో ప్రేమ విందు ఏర్పాటు చేస్తున్నట్లు కో ఆప్షన్ సభ్యులు జెయం మిషేక్ తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం క్రైస్తవ పెద్దలు ఎంబి సీయోను సంగంలో సమావేశం నిర్వహించారు. గత ఏడాది దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఏడాది కొత్తకోటలో ప్రభుత్వం తరపున క్రైస్తవులకు ప్రేమ విందును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకద్రఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్యతితులుగా హాజరువుతున్నారని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలలోని అన్ని గ్రామాల క్రైస్తవ సోదరులు ఈ ప్రేమ విందుకు హాజరు కావాలని కోరారు. కొత్తకోటలోని ఎంబి చర్చి కౌంపౌండ్ వాల్‌లో ప్రేమ విందును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కొత్తకోట పట్టణ పుర ప్రముఖులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కోరారు.

## ఘనంగా శారద మాత జయంతి వేడుకలు



శారదా మాత జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు22 ప్రభాతవార్త:** దివ్య జననీ శ్రీ శారదా మాత 172 వ జయంతి ఉత్సవాల ఆదివారం మండలంలోని మద్దెలబీడు గ్రామంలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున నగర సంకీర్తన, సుప్రభాత సేవ నిర్వహించారు. సాయంత్రం ఆరాత్రికం అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ తో పాటు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సేవాసమితి ఆధ్వర్యంలో భజన మండలి సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు శశిధర్, సేవా సమితి సభ్యులు నర్సింలు, వెంకట్రాములు, గోపాల్, జె.గోపాల్, మోహన్, కుర్వ వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ముడుమాల్ యువకుడు ఎంపిక

**కృష్ణ, డిసెంబరు22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీల్లో కృష్ణ మండలం, ముడుమాల గ్రామానికి చెందిన కటికల్ పరుశరాములు జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల మెడల్ తో అభినందించి, యువకులు రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడా పోటీల లో నారాయణ పేట జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ గోపాలం, ముడుమాల హైస్కూల్ పీఈటీ మీనా కుమారి పాల్గొన్నారు.



## విద్య, ఉపాధికి స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)


విద్యార్థులతో అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ఆవరణలో శ్రమదానం చేసి హాస్టల్ మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ రాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఫయాజ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పథకం ప్రకారమే దొంగతనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిభ కనబర్చిన పెబ్బేరు ఎస్సై, హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు, నరసింహ, భాస్కర్, నవీన్, గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఐజి ప్రత్యేకంగా అబినంధించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ , ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసి ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త సతీష్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టల మధ్య దాచిన ధాన్యం

(మొదటి పేజీ తరువాయి)


డిసియం ను స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

తనిఖీలు చేయగా అంతు పట్టని నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఆ ధాన్య విలువ సుమారు 20కోట్లకు పైగా ఉన్నట్లు సంబం ధిత అధికారులు గుర్తించారు.

**యజమానిపై కేసు నమోదు:** గుట్టల మధ్య నిల్వ ఉంచిన ధాన్యాన్ని సమాచారం మేరకు దాడులు చేసి పట్టుకున్నాం, అక్రమంగా తరలించడానికి చూసిన సంబంధిత యజమాని మధుసూదన్ రెడ్డి పై, డిసియం పై కేసు నమోదు చేశాం. అక్రమంగా తరలించడానికి చూస్తున్న ధాన్యం ప్రభుత్వానిదే, రెవిన్యూ రికవరీ చట్ట ప్రకారం ఆస్తులను జప్తు చేయడంతో పాటు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది.

## కీర్తి కోసం పని చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు తీసుకెళ్లామని అన్నారు. నా హయాములో మంజూరు అయిన బి.సి మహిళా కళాశాల, జె.ఎన్.టి.యు కళాశాలనిర్మాణాల కోసం మౌలిక వసతుల కల్పన కోసం చిన్నారెడ్డి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాణీలక్ష్మీదేవమ్మ కళాశాల ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని దానికి కొనసాగింపుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేద్దామనీ కోరారు. ఆహ్వాన కమిటీ నిరంజన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించింది. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 200 గొర్రెలు మృతి

- ప్రభుత్వం గొర్రెల కాపరులను ఆదుకోవాలంటున్న గ్రామాల ప్రజలు
- గొర్రెల మృతి సంఘటనపై ఎస్పీ, సీఐలతో మాట్లాడిన పేట ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాకు చెందిన కొల్లంపల్లి, ధన్వాడ, నిడుగుర్తి గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులు గత కొన్నిరోజుల కిందట గొర్రెల మేత కోసమని పలనాడు జిల్లా దాచేపల్లి మండలం గ్రామం వెళ్లారు. ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో 200 గొర్రెలు చనిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి పలనాడు జిల్లా అధికార పార్టీ ఎమ్మెల్సీ, నాయకులతో ఫోన్ చేసి జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. కాగా అక్కడున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు విజయ్ కుమార్ ఆర్. వెంకట్ రాములు సంఘటన స్థలానికి చేరుకుని పరామర్శించారు. చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన గొర్రెల కాపర్లను సైతం ఆదుకోవాలని అన్నారు. గాయపడ్డ వారిని నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వం గొర్రెల కాపరులను ఆదుకోవాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం, దాచేపల్లి దగ్గర రోడ్డుపై నారాయణపేట జిల్లా కొల్లంపల్లి, ధన్వాడ, గ్రామ నివాసులైన గొర్రెల కాపరులు ఆదివారం ఉదయం గొర్రెలను మేతకు తరలిస్తుండగా హైదరాబాదుకు చెందిన ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో 200 గొర్రెలు అక్కడికక్కడే మరణించినట్లు వాటికి నష్టపరిహారం రూ.30 లక్షల జరిగినదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కన్వీనర్ పిడుగు కన్కప్ప,యాదవ సంఘం నాయకులు గోపాల్ యాదవ్‌లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ప్రతి గొర్రెకు రూ.20 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ప్రమాద వివరాలు తెలుసుకొని ప్రమాదానికి కారణమైన బస్సు యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి నష్టపరిహారం అందేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో ధన్వాడ, కొల్లంపల్లి, గ్రామాలకు చెందిన ఆవుల మల్లేష్ తండ్రి ఆవుల బాలరాజు, కర్రెప్ప తండ్రి నెంబర్ పోషప్ప, గొర్రెల కాపరులకు తీవ్ర గాయాలయ్యాయి వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్నికోరారు. నారాయణపేటకు చెందిన గొర్రెల కాపరులు, గొర్రెలు తరుచూ ప్రమదాలకు గురై చనిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా గొర్రెల కాపరులకు గోర్లకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## హెచ్‌పీ గ్యాస్ గోదాంలో సిలిండర్ పేలి ఒకరు మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు


సిలిండర్ పేలి గాయాల పాలైనవారు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ గోదాంలో సిలిండర్ పేలి ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మద్దూర్‌లో చోటు చేసుకుంది.అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని హెచ్‌పీగ్యాస్ గోదాంలో గుండుమాల్ మండల కేంద్రానికి చెందిన నరేష్, కృష్ణతో పాటు కోయిలకొండ మండలం అవంగపట్నం గ్రామానికి చెందిన నవీన్ కార్మికులుగా పనిచేస్తున్నారు. కాగా ప్రమాదవశాత్తు నరేష్ మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయాలు కావడంతో చికిత్సల నిమిత్తం 108 లో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన నరేష్ కుటుంబంలో రోదనలు వెన్నంటాయి. బతుకు దెరువు కోసం పనిచేస్తున్న వారికి ఈ సంఘటన తీవ్ర అసంతృప్తిని మిగిల్చింది.

## అడవి జంతువుల దాడిలో ఆవు దూడ మృతి



**వెల్దండ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్‌కు చెందిన వ్యవసాయ పొలం వద్ద ఆవు దూడను కట్టేసి ఇంటికి వచ్చారు. తిరిగి ఆదివారం ఉదయం వెళ్లి చూడగా మృత్యువాత పడి ఉంది. దూడపై గుర్తుతెలియని అడవి జంతువు దాడి గుర్తించి అటవీశాఖ అధికారి లలితకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతిచెందిన దూడను, పాద ముద్రలను పరిశీలించారు. ఆ ఆవు దూడ విలువ సుమారుగా రూ.25 వేల వరకు ఉంటుందని రైతు దాసరి రమేష్ బోరున విలపించారు. వెల్దండ మండలంలోని గ్రామాల రైతులు తమ పొలాల వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకొని, అందులో పశువులను, లేగ దూడలను కట్టేసుకోని రక్షించుకోవాలని మండల అటవీశాఖ అధికారి లలిత ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీను, అల్లే లక్ష్మయ్య, తాండ్ర కొండల్, గోరటి జగన్, గుడే బిరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తెలంగాణ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్స్ పోటీలు

**-పోటీలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే**


క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్స్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ క్రాస్ కంట్రీస్ పోటీలు ఆదివారం ముగిశాయి. పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డిలు రాష్ట్ర 10వ క్రాస్ కంట్రీస్ పోటీలకు ప్రణాళికతో ఏర్పాట్లు చేశారు. ఈ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలకు ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై 10 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 1200 మంది క్రీడాకారిణి క్రీడాకారులు రాష్ట్ర నలుమూలలోంచి హాజరయ్యారు. ఆహ్లాదకరంగా సాగిన అథ్లెటిక్స్ పోటీల్లో 10 కిలోమీటర్ల పరుగు పందెం పోటీల్లో మెదక్ జిల్లాకు చెందిన యుగంధర్ యాదవ్ ప్రథమ స్థానంలో, హైదరాబాద్‌కు చెందిన రమేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో సూర్యాపేటకు చెందిన ఉమా ప్రథమ స్థానంలో, మహబూబ్‌నగర్‌కు చెందిన కావ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. 8 కిలోమీటర్ల పరుగు పందెంలో నాగర్‌కర్నూల్ కు చెందిన చౌదరి, యాదాద్రి భువనగిరికి చెందిన చంద్రశేఖర్ ప్రసాద్, మహబూబ్‌నగర్‌కు చెందిన శివ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 6 కిలోమీటర్ల పరుగు పందెంలో అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, అరవింద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 8 కిలోమీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో స్వప్న కీర్తన, అఖిలలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో, 6 కిలోమీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో మల్లికా, రాజేశ్వరి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్ బహుమతులను అందించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజేందర్ యాదవ్, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్టాన్లీ జేమ్స్, ప్రధానకార్యదర్శి సారంగపాణి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపొగుల స్వాములు, అంతర్జాతీయ అథ్లెట్ లావణ్యరెడ్డి, లక్ష్మి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అంజయ్య, ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,బాలు నాయక్, శంకర్ నాయక్, అలీ, జిల్లెల రాములు, కాటుక రామస్వామి, అంజయ్య, ప్రసాద్, భీముడు, బాల్‌జగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి



**ఆత్మకూరు డిసెంబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఇరవై ఒక్క వేల రూపాయల వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆ సంఘం రెండవ జిల్లా మహాసభల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం శాసనసభ ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు తక్షణమే పదివేల రూపాయలు చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంటామని ప్రకటించి నేటికి ఏడాది పూర్తయినప్పటికీ కనీస వేతనం చెల్లించకుండా కార్మికుల శ్రమను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు గడచిన 25 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గురుకుల పాఠశాలలో విద్యను కొనసాగిస్తున్న విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచుతున్నట్లుగా ప్రకటించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రం ఆరు నెలలకు ఒకసారి మెనూ చార్జీలు పెంచాల్సి ఉన్నప్పటికీ నేటి వరకు మెనూ చార్జీలు పెంచకపోవడం పట్ల నాణ్యమైన భోజనాన్ని అందించలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ 60 సంవత్సరములకు రిటైర్మెంట్ తర్వాతఐదు లక్షల రూపాయలు చెల్లించాలని ప్రమాద భీమా పథకం కింద 20 లక్షలకు బీమా వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకునేందుకు లేబర్అధికారులకు ఆదేశాలుజారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ అర్ధాకాలితో అలమటిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించి తక్షణమే కనీస వేతన చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం వనపర్తి జిల్లా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షురాలుగా గీతాబాయి ప్రధాన కార్యదర్శిగా హేమలత ఉపాధ్యక్షులుగా లలితమ్మ కార్యవర్గ సభ్యులుగా 13 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వంగూరు, డిసెంబరు22 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000వ సంవత్సరంలో 10 తరగతి పూర్తి చేసుకొని నేటికీ 25 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆనాటి విద్యార్థులు సిల్వర్ జూబ్లీని పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మాటలు విద్యను ఇలా ఆస్వాదించి ఏ స్థాయిలో ఉన్నారో వారి అనుభవాలను పాఠశాలలో చేసిన చిలిపితనాలను నెమరు వేసుకుంటూ బాల్యంలోకి మరోసారి వెళ్లి ఆత్మీయులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఆనాడు ఒకతరమైన బాధ్యతతో ఉపాధ్యాయులు తమ విధి నిర్వహణలో నిర్వహించడంతో విద్యార్థులు ఉన్నత స్థాయిలోఉండి గురువులను స్మరించుకుంటూ గురువులకు సన్మానం చేసి గురు కృతజ్ఞతగా పాదాభివందనం చేసి పులమాలతో సన్మానించారు.ముందుగాసరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు తెచ్చే విధంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంశుభపరిణామనితమవిద్యార్థులనుగురువులు అభినందించారు.

## దర్గా ప్రాంగణంలో రేకుల షెడ్డును ప్రారంభించిన టాస్క్ సిఓఓ రాఘవేందర్ రెడ్డి




**వెల్దండ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో భక్తుల సౌకర్యార్థం దర్గా వద్ద మాట ఇచ్చిన ప్రకారం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.2.50 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డును ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సైదులు దేవుని ఆశీర్వాదాలు గ్రామస్తులపై ఎల్లప్పుడు ఉండాలని, నిరుద్యోగయువత కోసం మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని, నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలను ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డినిగ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సైదులు దర్గా ధర్మకర్తలు జంగమ్మ, మీనయ్య, సైదులు, సర్వేశ్, గ్రామస్తులు రామచంద్రయ్య, చెన్నయ్య, వెంకటేష్, జంగయ్య, జగన్, సత్యనారి, పాండు, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండల్ యాదవ్, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట

**వెల్దండ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన కాటిక ప్రమోద్‌కుమార్‌కు మంజూరైన రూ.13వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, రాజశేఖర్, ఆంజనేయులు, అనిల్‌కుమార్, విజయ్‌రాథోడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రేమ త్యాగం క్రీస్తు మార్గం

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వెల్దండ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రేమ త్యాగం ఏసుక్రీస్తు సూచించినమార్గమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఆదివారం చర్చిలో ప్రభుత్వ పరంగా సెమీ క్రిస్మస్ విందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. క్రైస్తవ పెద్దలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీసస్ బోధనలను అనుసరించి చెడుకు దూరంగా ఉండాలని, ఏసుప్రభువు ప్రజలందరికీ ప్రేమాభిమానాలు పంచారని, ఏసుక్రీస్తు జీవనం క్షమాగుణానికి ప్రేమ సౌభ్రౌతుత్వానికి ప్రతీక అని అన్నారు. క్రీస్తు సూచించిన మార్గంలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు సంజీవ్‌యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, జంగయ్య యాదవ్, క్యాసారపు వెంకటయ్య, రాజశేఖర్, కేశమల్ల కృష్ణ, హరికిషన్, రషీద్, పోలే రాజు, శంకర్‌నాయక్, ఎర్రశ్రీను ముదిరాజ్, పుల్లయ్య, కృపానందం, లాజరస్, జాషువా తదితరులు ఉన్నారు.

## నవోదయలో అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బిజినపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో ఆదివారం నాడు 30వ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహుతులను అలరించింది. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం సాధించిన విజయాలను, అధిగమించిన మైలురాళ్లను సభావేదికగా పంచుకున్నారు. పూర్వవిద్యార్థుల విశిష్టతను, వివిధ రంగాల్లో వారు సాధించిన ప్రగతిని కొనియాడారు. భావితరాలకు తమ విజ్ఞానాన్ని పంచేవిధంగా తదుపరి కార్యాచరణను ప్రకటించవలసిందిగా కోరారు. సంఘం నూతన అధ్యక్షులు రాజేష్ కుమార్ ప్రసంగిస్తూ నవోదయ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు.గత రెండు సంవత్సరాల 12, 10 తరగతుల టాపర్లకు మొదటి బ్యాచ్ విద్యార్థులు డా.జ్యోతి, రాధిక, ప్రవీణ్‌ల సౌజన్యంతో ప్రశంసా పత్రాలను, పథకాలను ప్రధానం చేశారు.ప్రస్తుత విద్యార్థులు,పూర్వవిద్యార్థుల సంయుక్త సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించాయి. పూర్వ విద్యార్థులు రమేష్‌గౌడ్,విజయ్ తదితరులు వారి ఉద్వేగ పూరిత ప్రసంగాలు విద్యార్థులను చైతన్యపరిచాయి. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం. వెంకట్ రెడ్డి, జెట్టి శ్రీనివాసులును పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాలనుండి, విదేశాల నుండి విచ్చేసిన 30బ్యాచుల విద్యార్థులు ఈ కార్యక్రమంలో అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.



సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

## ప్రజలపై భారం మోపొద్దు

- చెత్త సేకరణ ప్రైవేటీకరణపై ఆల్ పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకోండి
- జడ్చర్ల పాలకవర్గానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సూచన

**జడ్చర్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో చెత్త సేకరణ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం నిర్ణయంపై పునరాలోచించాలని, ఆల్ పార్టీ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాలకవర్గానికి సూచించారు. ఆదివారం కౌన్సిలర్లు మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి పాలకవర్గానికి పలు సూచనలు సలహాలు అందించారు.చెత్త సేకరణకు సంబంధించి మిగతా మున్సిపాలిటీలలో అనుసరిస్తున్న విధానాలపై సమీక్షించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా పనిచేయాలని మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజలపై భారం మోపే చర్యలకు పూనుకోవద్దని సూచించారు.

## గృహ ప్రవేశాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల సంఘం తీర్మానం

**కల్వకుర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని డబుల్ బెడ్ రూం వద్ద సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఈ నెల 3 తేదీన ఇచ్చిన హామీ ప్రకారం డిసెంబర్ 30వ తేదీ వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, లేని పక్షంలో ఎవరి ఇంట్లోకి వాళ్లు వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నామని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం నాయకులు ఆంజనేయులు, కృష్ణవేణి, నరసింహ, పద్మ, శ్రీనివాసులు, వెంకటాచారి, బాలకృష్ణ, సుభాన్, అరుణ్, సాయిబాబాలు తీర్మానించారు. డబుల్ బెడ్ రూమ్‌లో లబ్ధిదారులను గుర్తించి 20 నెలలు గడుస్తుందని, 6 నెలల క్రితం ఎమ్మెల్యేను ఆయన ఇంటికి వెళ్లి ఇవ్వాలని అడుగగా పనులు పూర్తి చేసి ఇస్తామని, దసరా, దీపావళిపండుగలకు అందిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్నటువంటి కొన్ని పనులు పూర్తయ్యాయని కేవలం కలర్ మాత్రమే మిగిలి ఉందని, కలర్ లేకున్నా ఇండ్లు అందించి లబ్ధిదారులకు అండగా నిలువాలని కోరారు. ఇంటి అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికే అనేకసార్లు కలెక్టర్, తహసీల్దార్,ఎమ్మెల్యేతో పాటు పలు అధికారులుచనాయకుల చుట్టూ తిరుగుతున్నామని, ఇబ్బందులుదృష్టిలో పెట్టుకొని లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించాలన్నారు. మీరు చెప్పిన తేదీల్లో ఇండ్లు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు మైనుద్దీన్, సఫియా బేగం, పార్వతమ్మ, శ్రీధర్, అంజద్ ,లలిత ,ఖలీల్, శ్రీధర్ యూనూస్ తదితరులు పాల్గొన్నారు.

## జనని హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**పెబ్బేరు డిసెంబరు22 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో నూతనంగా ప్రారంభించిన జనని హాస్పిటల్ ను వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి సందర్శించి డాక్టర్లను అభినందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందించాలని ప్రజల మన్ననలు పొందాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రియాంక, డాక్టర్ జయచంద్రను,సుబ్బయ్య శెట్టి, కాంగ్రెస్ నేతలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మధుర నగర్ కాలనీకి చెందిన గున్న ముత్యాలు (41), రజిత ఇద్దరు భార్యభర్తలు. ముత్యాలు జిల్లా కేంద్రంలోని డిఎంవాచ్ఓ ఆఫీస్‌లో కాంటాక్ట్ పద్ధతిలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య కొన్ని రోజులు నర్సు ఉద్యోగం చేసి మానేసింది. ఈ క్రమంలో అతని భార్య రజిత భర్త కు తెలియకుండారూ.1.50లక్షలు ఒక వ్యక్తి దగ్గర అప్పు చేసింది. అదే వ్యక్తి దగ్గరభర్త లక్ష రూపాయలను అప్పుగా తీసుకున్నాడు. ఇది ఇలా ఉండగా శనివారం అప్పు ఇచ్చిన వ్యక్తి ముత్యాలు ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలని గట్టిగా నిలదీయడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు ముత్యాలును కిందకు దింపి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి తల్లి అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 25న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వెల్దండ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు చైర్మన్ మట్ట మదన్ గౌడ్, అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వరోజు ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని,యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సిఎంఆర్ బియ్యాన్ని సకాలంలో పంపాలి

**కల్వకుర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పలు రైస్ మిల్లులను ఆదివారం తహశీల్దార్ ఇబ్రాహీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మిల్లుల యజమానులకు ప్రభుత్వం కోనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన రికార్డులను, వివరాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నిర్దేశించిన సిఎంఆర్ బియ్యాన్ని వెంటనే పంపాలని మిల్లుల యజమానులకు ఆదేశించారు. సకాలంలో సిఎంఆర్ బియ్యాన్ని పంపనివారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుక్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**భూత్పూర్,డిసెంబరు 22,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటిపర్తి కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు ప్రదీప్ సోదరుని కుమారుడి వివాహం ఆదివారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని సారిక టౌన్షిప్‌కు ఎదురుగా ఉన్న వాసవీగార్డెన్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హాజరై నూతన వధూవరులి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరియా నాయక్,దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి,వడ్డె శ్రీనివాసులు,టి వెంకట్ రెడ్డి(టీవీరెడ్డి) ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి



ఏడుపాయల ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం భక్తుల సందడి

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భకక్తులతో సందడిగా మారింది. ఆయానికి సూదర ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి దర్శించుకునేందుకు రావడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో, మడుగుల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకువ జామున అమ్మవారి మూల విరాట్ విగ్రహనికిఅభిషేకంనిర్వహించిపట్టువస్త్రాలు, రంగురంగుపూలతో అందంగా అలంకరించి వేదమంత్రాలు వల్లిస్తూ ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, వర్ణాచారి, బత్తిని రాజు, నరేష్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు

### కేంద్ర హోం మంత్రి దిష్టి బొమ్మను దహనం

**కంగ్టి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని బోర్గిగ్రామంలో ఆదివారం గ్రామస్తులు హోం మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ గురించి మాట్లాడటం సిగ్గు చేటని ఈరోజు మీరుఅనుభవించినపదవులు, అంబ్కేదర్ పెట్టిన భిక్షేనని అందరికి సమానమైన హక్కులు ప్రసాదించిన వ్యక్తి అంబేద్కర్ అని వారికి హేళన చేయడం తగదన్నారు. కాగా బోర్గి గ్రామ అంబేద్కర్ కూడలివద్ద గ్రామానికి సంబంధించినమురికినీళ్లు అంబేద్కర్ చుట్టు పక్కన నిలబడి ఉంటుందని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మురికి కాల్వల గురించి విన్నవించినా పట్టించుకోవడం లేదని మురికినీటినికూడా నివారించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బోరి సంజీవ్, అబ్రాహం, మారుతి, మనోహర్, గౌతమ్, దిగంబర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

### మల్లన్న జాతరలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

**కల్హేర్ , డిసెంబరు 22 ప్రభాతవార్త:** కల్హేర్ మండల పరిధిలోని మార్ది గ్రామంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివారం గ్రామంలో మల్లన్న స్వామి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మేకల గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బాపు మల్‌శెట్టి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్‌యాదవ్, నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓం ప్రకాష్,మాజీఎంపిపి గుర్రపు సుశీలమ్మ, అంజన్న, గ్రామ పెద్దలు, శోభమ్మ, జనార్ధన్, రవి సుధాకర్, విఠల్ సాయిగోండ, మల్‌గోండ తదితరులు ఉన్నారు.

### ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. గత మూడు రోజులుగా ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. జాతరఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

### నేటి రైతు దినోత్సవానికి తరలిరండి

**మునిపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని రైతు వేదికలో రైతుదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మంజీర రైతుసమాఖ్య అధ్యక్షులు టిపృథ్వీరాజ్ తెలిపారు. రైతు వేదికలో ఉదయం 11.30గంటలకుప్రారంభం అయ్యే రైతు దినోత్సవ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, ఆర్‌డిఓ సిఎచ్ రవీందర్‌రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యం వసంతకుఆరి, సడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ రాంచందర్ నాయక్, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్ సడాకుల కుమార్, అధికారులు యండి రిజాజ్, వెంకటలక్ష్మి, ఝూన్సీలక్ష్మిబాయి, కొండాపూర్ ఎంపిడిఓ టి శ్రీనివాస్‌లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పృథ్వీరాజ్ వినతి చేశారు.

### చిన్నారిని అశీర్వదించిన ఎమ్మెల్యే



నామకరణం వేడుకల్లో పాల్గొన్న మెమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ కుమారుడి నామకరణం వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారిని అశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గుండుపాటిల్, పుండులాల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా అర్జున్

**అల్లాదుర్గం,డిసెంబరు 22, ప్రభాతవార్త:** యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా కర్ర అర్జున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు ఉపాధ్యక్షురాలిగా జే స్వప్న, కోశాధికారిగా ప్రదీప్‌రెడ్డి, అడిట్ కమిటి సభ్యులుగా పి రవీందర్, ఎప్‌డబ్ల్యూఎఫ్ సభ్యులుగా పి చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

### బేల్ అయ్యప్పగుడిలో మహా అన్నసమారాధన

**రామచంద్రాపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** బేల్ అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం 57వ మహా అన్నసమాదారధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి అయ్యప్ప మాల దీక్షాదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 25న అయ్యప్ప స్వామి ఊరేగింపుకు ముందుగా వచ్చే ఆదివారం ఆలయంలో మహా సమారాధన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం ఆలయంలో కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి పరమేశ్వరన్ పిళ్లై స్వామి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్‌కుమార్, గురుస్వాములు, మాలదారులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# బంజారాల సమస్యలను పరిష్కరించాలి

**బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాములునాయక్

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు22,ప్రభాతవార్త :** దేశంలో ఉన్న బంజారాల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సబావత్ రాములు నాయక్ అన్నారు.ఆదివారం రోజున పట్టణంలోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన బోర్ బండార్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అనే సంఘం 1953లో ఆవిర్భవించిదని దీనికి ముంబైలో నామకరణం చేశారని గుర్తు చేశారు.

సంఘం లక్ష్యం దేశంలో ఉన్న గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.దేశంలోని గిరిజన, బంజారాల సమస్యల పరిష్కారం కోసం ఇటీవలనే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఐదు డిమాండ్లతో రెండు రోజులు రాష్ట్రం నుండి 500ల మందితో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు.అయితే ఈ రాష్ట్రంలోని బంజారాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరిలో బంజారా కాన్ఫిరెన్స్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు.తాను సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటి సారి హుస్నాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.అంతకు ముందు వారి ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# జహీరాబాద్‌లో దళిత సంఘాల నిరసన ర్యాలీ

**జహీరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ ఆదివారం దళిత సంఘాలు, సమతా సైనిక్ దళ్, బుద్దిస్ట్ సొసైటీల ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అ సందర్బంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సందర్భంగా అమిత్‌షా అంబేద్కర్ పేరు బదులుగా దేవుడి పేరు స్మరిస్తే స్వర్గానికి వెళ్లారని కించపరచడం యావత్ జాతి ప్రజలను కించపర్చడమే అన్నారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అమిత్‌షా క్షమాపణలు చెప్పకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత సంఘాలు, సమతా సైనిక్ దళ్, బుద్దిస్ట్ సొసైటీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి పట్టణ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు.



జహీరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

## అయ్యప్పస్వాముల శరణు ఘోష



పాపన్నపేటలో అయ్యప్పస్వాముల శరణు ఘోష దృశం

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్న పేట ఆదివారంఅయ్యప్పస్వాములు శరణుఘోషతో దద్దరిల్లింది. పాపన్నపేట అయ్యప్ప సన్నిదానం ఆధ్వర్యంలో ఆరట్టు ఉత్సవాన్ని భక్తి శ్రద్దలతో ఘన ంగా నిర్వహించారు. స్వామి వారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు చేసి స్వావి వారికి అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించి వాహనంలో ప్రతిష్టించుకుని అయ్యప్పస్వాములు నృత్యాలు చేస్తూ, స్వామి వారినిస్మరిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం పాత చెరువు వద్ద చక్రస్నానం నిర్వహించారు. కార్యక్రమంలోఅయ్యవ్పస్వాములు, భక్తులుపాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సాధించిన పతకాలతో విద్యార్థులు

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు:** 22 ప్రభాతవార్త: జాతీయ స్థాయి కరాటే పోటీలను డైనమిక్ షోటోకాన్ అండ్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు మేడ్చల్‌లో నిర్వహించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు నాగేష్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైనమిక్ షోటోకాన్ కరాటే వారు జాతీయ స్థాయి కరాటే పోటీలను మేడ్చల్‌లోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించడం జరిగిందని, ఈ కరాటే పోటీలకు వివిధ రాష్ట్రాలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కరాటే పోటీలలో మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థులు బ్లాక్ బెల్ట్ టీమ్ కటాస్ విభాగంలో

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



రాయపోల్‌లో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు చేస్తున్న దృశ్యం

**రాయపోల్ డిసెంబరు22ప్రభాతవార్త :** యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహాకరించాలనిఇంచార్జ్ రాయపోల్ ఇంచార్జ్ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు.సిద్దిపేట సిపి అనురాధ గారి ఆదేశాల మేరకు అదివారంరాయపోల్ మండల కేంద్రంలోని పలు కిరాణా దుకాణాలు,బేకరీలు,టీ స్టాల్,సూపర్ మార్కెట్‌లలో నార్కోటిక్ డాగ్స్ ద్వారాతనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు అమ్మితేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ దేవయ్య,కానిస్టేబుల్ స్వామి పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



**నర్సాపూర్‌డిసెంబరు: 22. ప్రభాతవార్త.** నర్సాపూర్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం ఆదివారం శ్రీనివాస్ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పడిపూజా కార్యక్రమానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ గురు స్వామి. హాజరయ్యి పడిపూజా లో పాల్గొన్నారు.ఈ మేరకు అయ్యప్పదీక్షా సావ్మఉలందరు అయ్యప్ప శరణుఘోషతో భజనలతో భక్తి శ్రద్దలతో ఘనగంఠ నిర్వమించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గురుస్వామి అశోక్ గౌడ్ గురు స్వామి. తో పాటు రాములు గురు స్వామి, అశోక్ గురుస్వామి నాగరాజ్ గురుస్వామి, వెంకట్ రెడ్డి గురుస్వామి , అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల కు టిపిటిఎఫ్ అండ

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వమే వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంతో 13వ రోజుకు చేరుకుంది. టిపిటిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్, రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకయ్యలతో కలిసి సంఘీభావం ప్రకటంచి ఆయన మాట్లాడారు. గత 13 రోజులు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమగ్ర శిక్ష విభాగంలో 20 వేలకు పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలి చాలనీ జీతాలతో జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడం లేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దికరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యారంగంలో క్రీయాశీలకంగా పని చేస్తుననన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు టిపిటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు

# ఫిబ్రవరి 3న వెయ్యి గొంతులు-లక్ష డప్పులు

## పల్లె సంజీవయ్య పిలుపు

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణఅమలుకోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 3న హైద్రాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు- లక్షడప్పులు మహాప్రదర్శన కార్యక్ర మానికి దళితులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జోగిపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య, రాష్ట్ర కో-ఆర్డినేటం, ఉమ్మడి మెదక్‌జిల్ల ఇంచార్జి డప్పోల రమేష్‌లు సూచించారు.



మాట్లాడుతున్న దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య

ఆదివారం మండల పరిధిలోని తాడ్దానిపల్లి చౌరస్తాలో వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహాప్రదర్శన సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లె సంజీవయ్య, డప్పోల రమేష్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో బావులు, బస్తీలు వేరు వేరుగానే ఉన్నాయని, ఏనాడూ మాల మదిగలు కలిసి లేరని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన మాటను అమలు చేయాలన్నారు. రాజకీయాలు,సంఘాలకు అతీతంగాప్రతి గ్రామంనుంచి సంకనడప్పు వేసుకుని కార్య్ర కమానికి తరలివచ్చి మాదిగల సత్తా చూపాలని సూచించారు.

ఈసందర్బంగాసంగారెడ్డి -నాందేడ్,అ కోలా 161జాతీయ రహ దారిపై డప్పులతో ప్రదర్శన చేపట్టారు.

సమావేశంలోఎమ్మార్పీఎస్ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, ఏర్పుల కృష్ణ మాదిగ, నాగులపల్లి శ్రీహరి,రచయిత సొన్నాయిల బాలరాజు, అమృబండారి కోపూరి నర్సింలు, ఎర్రోళ్ల రమేష్, లింగం,గణపతి,ఏర్పుల రాజేందర్, శ్రీకాంత్, బుర్కల శివకుమార్ పాల్గొన్నారు.

## అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి

**-అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు**



విలేఖరులతో మాట్లాడుతున్న అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు

**అల్లాదుర్గం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షానుబర్తరఫ్ చేయాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షులు,న్యాయవాది రామారావు డిమాండ్ చేశారు. సాక్షాత్తు పార్ల మెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేయడం హేయమని దుయ్య బట్టారు. అంబేద్కర్‌ను కించపర్చేల మాట్లాడిన అమిత్‌షా వెంటనే భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించాలని సూచించారు. మంత్రి పదవి నుంచి అమిత్‌షాను తొలగించకుంటే హైద్రాబాద్‌ను ముట్టడిస్తామని హెచ్చ రించారు.కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బాలరాజ్, అశోక్, బిసి నాయకులు కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లిలో ఆర్ఎఎఫ్ ఫ్లాగ్ మార్చ్

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిక్షణలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని కొమురవెల్లిలో చేర్యాల సిఐ శ్రీను ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ మండల కేంద్రంలోని ప్రధాన వీధులు దేవాలయం ఆవరణలో ఫ్లాగ్ మార్చ్ సాగింది. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, రాఫిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటి కమాండెంట్ టిపి బగేల్, సిఐలు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఈనెల 23న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఈ జె.మధు తెలిపారు. మండల పరిధిలోని కొమురవెల్లి, కిష్టాంపేట, గౌరాయిపల్లి, రాంసాగర్, ఐనాపూర్ గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాని కోరారు. మధ్యాహ్నం1 తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్దరణ చేయడం జరుగుతుందన్నారు.

### వధువుకు పుస్తెమెట్టెల పంపిణీ

**కొమురవెల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురువన్నపేట గ్రామానికి చెందిన నూతన వధువుకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ సందర్భగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం సేవ కార్యక్రమాలు చేపట్టడంజరుగుతుందన్నారు. పేదలను ఆదుకోవడంలోనే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలుచేపడుతా మన్నారు. కార్యక్రమంలో బచ్చల్లు సాయిమల్లు, గురువయ్యగౌడ్, బచ్చల పరశరాములు, తుక్కోజు నరసింహులు, బుడిగ రమేష్‌గౌడ్, మకిలి కనకయ్య, ఎం.డి.హర్షద్ అలీ, సతీష్, వరిగంటి బాబు, రమణ, పవన్, నవీన్, మహేష్, సాయి, నాగరాజు, ప్రసాద్,కిట్టుపాల్గొన్నారు.

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మిరుదొడ్డి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనంగా ఘనంగా నిర్వహించారు. 28 యేండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు అత్మీయఅనురాగాలు పంచుకున్నారు. విద్య బుద్దులు నేర్పిన గురువులకు శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పృథ్వీరాజ్, కిష్టయ్య, జగదీష్‌లతో పాటు పూర్వ విద్యార్థులు సాన యాదగిరి, చెన్నై భూపాల్‌గౌడ్, గున్నాల యాదగిరి, కాసా రవి. నక్క నరేష్, కుమ్మరి మల్లేశం, తోట వెంకటరెడ్డి, వంజరి నర్సింలు,సాన చంద్రం పాల్గొన్నారు.

### నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తలకొక్కుల లక్ష

**గజ్వేల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త):** తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం వంద మంది నిరుపేదలకు సోలాపూర్ చెద్దర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ 9వ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు చెద్దర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి రాజారాం, ఇప్ప ప్రభాకర్, ఆడెపు బాలచంద్రం, తలకొక్కుల దుర్గాప్రసాద్, తుమ్మ నర్సింలు, శ్రీనివాస్, శ్రీరాములు, చెప్యాల మల్లేశం, శివకుమార్, జగదీశ్వర్, మధుసూదన్, ఆడెపు వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, స్వరూప, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రేవంత్‌రెడ్డిది అసమర్థ పాలన

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, డిసెంబరు 22 (ప్రభాతవార్త):** అబద్దపు అసత్యపు పునాదులతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలహీనపర్చడమే కాకుండా రాష్ట్ర రైతాంగానికి సకాలంలో పెట్టుబడి సహాయం అందించడంలో విఫలమయ్యారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయాన్ని వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఆదానీ లాంటి దేశ అవినీతిపరులకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అక్రమ కేసులు పెడుతూ పాలన కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీద రాష్ట్రంగా మార్చిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందని ఎద్దేవ చేశారు. రేవంత్‌రెడ్డి విధివిధానాలు రైతుల పాలిట శాపంగా మారినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నియంత పాలన సాగిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు.